# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం 03
మార్చి 2024 , పేజీలు 8


## నవభారత్ సాక్షరతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,మార్చి02, సూర్య మేజర్ న్యూస్ :**



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవభారత్ సాక్షరతా కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అంచనా ప్రకారం దేశంలో దాదాపు 18 కోట్ల మంది, రాష్ట్రంలో 40 లక్షల మంది నిరక్షరాస్యులు ఉన్నారని, దశల వారిగా వీరందరినీ అక్షరాస్యులుగా మార్చే లక్ష్యంతో నవభారత్ సాక్షరతా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ( తరువాయి 6లో )

## రాష్ట్ర అభివృద్ధికి శ్రీపాదరావు అందించిన సేవల సదా స్మరణీయం

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,మార్చి02,సూర్య మేజర్ న్యూస్ :**



ఉమ్మడి రాష్ట్రంలో మంథని నియోజకవర్గ శాసనసభ్యుడిగా, శాసనసభ అధిపతిగా రాష్ట్ర అభివృద్ధికి విశిష్ట సేవలు అందించిన దుద్దిళ్ళ శ్రీపాదరావు ప్రజల గుండెల్లో సదా స్మరణీయుడిగా నిలిచారని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి పాల్గొని శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి మంథని నియోజకవర్గ శాసనసభ్యుడిగా, ఉమ్మడి రాష్ట్ర శాసనసభ అధిపతిగా వివిధ పదవులలో పని చేసి వినూత్న సంస్కరణలతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. మృధు స్వభావిగా అన్ని వర్గాలకు చేరువగా ఉంటూ రాజకీయ జీవితంలో యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని, దుద్దిళ్ళ శ్రీపాదరావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ప్రజా సేవలో ముందుకు రావాలని, మహనీయులు ఆచరించి చూపిన మార్గాలలో దేశ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఘనంగా దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు

**ఆసిఫాబాద్ ప్రతినిది 2 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజలతో మమేకమై అభివృద్ధి దిశగా వినూత్న సంస్కరణలతో సేవలు అందించిన దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలలో ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి హాజరై దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో జన్మించిన శ్రీపాదరావు రాజకీయ ప్రస్థానంలో ప్రజలతో మమేకమై అనేక సంస్కరణల ద్వారా అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. 3 పర్యాయాలు మంథని నియోజకవర్గ శాసనసభ్యుడిగా, శాసన సభాధిపతిగాగా అనేక పదవులలో ప్రజా సేవకు విశేష కృషిచేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. మహనీయులు ఆచరించి చూపిన మార్గాలను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ శ్రీపాదరావు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. మంథని నియోజకవర్గ శాసన సభ్యులుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ విశిష్ట సేవలు అందించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధి నుండి శాసనసభ్యులుగా, శాసనసభ అధిపతిగా వివిధ పదవులను అలంకరించి ప్రజా శ్రేయస్సుకు కృషి చేశారని, మాజీ ప్రధాని పి. వి. నరసింహారావు అనుచరుడిగా, గోదావరి నది పరివాహక ప్రాంతంపై అనుభవం కలిగి ఉండి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని, శ్రీపాదరావు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## "పల్స్ పోలియో" పోస్టర్ ను విడుదల చేసిన

### - అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) కిషోర్ కుమార్

**నిర్మల్ మార్చి 2, సూర్య మేజర్ న్యూస్**

సమీకృత అధికారుల కార్యాలయ సముదాయంలో అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్తో కలిసి శనివారం పల్స్ పోలియో పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 92,562 మంది 0-5 సంవత్సరం వయసుగల పిల్లలు ఉన్నారని వారందరికీ కూడా పోలియో చుక్కలు అదే విధంగా అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నయనా రెడ్డి డిప్యూటీ జిల్లా విస్తరణ,మీడియా అధికారి బారె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

ఆదివారం 03 మార్చి 2024

# సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరవ్ కు టికెట్ ఇవ్వకపోతే ఆదివాసీల సత్తా ఏంటో చూపిస్తాం

## - ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్



**ఇంద్రవెల్లి,మార్చి02,సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ బిజెపి పార్లమెంట్ టికెట్ ను సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావ్ కు కేటాయించాలని ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శనివారం స్థానిక రగల్ జెండా కమిటీ హాల్లో ఆదివాసి సంఘాల నాయకులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.గత 2019 ఎన్నికల్లో సోయం బాపూరవ్ టికెట్ కేటాయించడంతో ఆదివాసి నాయకులు ఒకటై భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. దాంతోనే అదిలాబాద్ జిల్లాలో ఐదు జడ్పిటిసిలు, ఎంపీపీ, సీట్లు పలు సర్పంచులు, ఎంపిటిసిలు గెలవడం జరిగిందని దాని ప్రభావంతోనే అసెంబ్లీ ఎన్నికల్లోను నాలుగు ఎమ్మెల్యే స్థానాలను గెలవడం జరిగిందన్నారు. ఒకవైపు కొంతమంది ఎదుగుతున్న ఆదివాసులను అనగదొక్కెందుకు కొందరు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.సో యం బాపూరావ్ కు బిజెపి టికిట్ ఇవ్వకపోతే ఆదివాసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆదివాసి సంఘాల నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. ఆదివాసిలంతా సోయం బాపూరవ్ వైపే మొగ్గు చూపుతామని స్పష్టం చేశారు. సమావేశంలో మెస్రం నాగ్ నాథ్,సో యం రాందాస్,మెస్రం ఆనందరావు, లక్ష్మణ్,ఆత్రం అశోక్,మెస్రం భీంరావ్ సిడం గుణ వంత్ రావ్ వివిధ ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఖానాపూర్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ఖానాపూర్,మార్చి02, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం 11,062 పోస్ట్ లతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఖానాపూర్ పట్టణంలో జగన్నాథ్



చౌక్ వద్ద ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు ఆదేశానుసారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెగా డిఎస్ఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపింది అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలనుండి విద్యార్థుల, నిరుద్యోగులపై పూర్తిగా నిర్లక్ష్యం వహించి ఎన్నో ఇబ్బందులకి గురి చేసింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే నిరుద్యోగులకి జాబ్‌లు వేయడం కాంగ్రెస్ మార్క్ కన్పిస్తుందని అన్నారు. నిరుద్యోగులకి , విద్యార్థులకి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేనా రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కోఆర్డినేటర్ పోలంపల్లి సచిన్ ,ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం , మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ ,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు కిషోర్ నాయక్ ,టౌన్ ప్రెసిడెంట్ నిమ్మల రమేష్ ,కాంగ్రెస్ నాయకులు తోట సత్యం, జహీర్ ,మడిగెల గంగాధర్ , శెట్టి శ్యామ్ ,ఆసిఫ్,సౌకత్,గుండా నరేష్,శ్రీకాంత్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు చట్టాలపైన

# అవగాహన కలిగి ఉండాలి

## - బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ముఖేష్

**బెల్లంపల్లి, మార్చి 2, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జే. ముఖేష్ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయగా. శనివారం భీమిని మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల ఏదైనా సమస్య వచ్చిన ప్పుడు భయపడకుండా స్పందించి ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. బాలికల హక్కులపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. సమస్య ఎదు రైనప్పుడు 100 డయల్ చేయాలన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్య ఉన్న మండల్ లీగల్ కౌన్సిలింగ్ అథారిటీకి బెల్లంపల్లి కోర్టుకి పోస్ట్ కార్డు ద్వారా ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. చిన్ననాటి నుంచి విద్యార్థులు క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థి దశలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యాన్ని సాధించేందుకు ఎన్నిసార్లు విఫలమైన మరో అవకాశం ఉందని ఆశావాద దృక్పథంతో ఉండాలన్నారు. చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అలా చదవడం వల్ల విద్యార్థి అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. విద్యార్థి దశలో మొబైల్ ఫోన్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి సమీర్ పాడిన పాటకు న్యాయ మూర్తి ముకేష్ పెన్నును బహుకరించారు. పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉంటే తెలుపాల్సిందిగా విద్యార్థులను కోరగా తాగునీటి సమస్య , కర్జిభింపూర్ నుండి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిప్ప మనోహర్, సీనియర్ న్యాయవాదులు గోపి కిషన్ సింగ్ ఠాకూర్, దుద్దిల్ల అశోక్, తాసిల్దార్ బికర్ణ దాస్, ఎస్సై ప్రశాంత్, ఇన్చార్జ్ హెచ్ఎం సువర్ణ, న్యాయవాదులు శివ బాలకృష్ణ, రవికుమార్, సంగీత, శ్రీనివాస్, అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొలువులు సాధించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఇచ్చోడ,మార్చి 02,సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండల కేంద్రలోని కెజిబివి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులు,వివిధ శాఖలలో కొలువులు సాధించారు.ఈ సందర్భంగా శనివారం కెజిబివి ప్రత్యేక అధికారిని మల్లికా,వారిని అభినందిస్తూ,శాలువలతో ఘనంగా సన్మానించారు.భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని కోరారు.ప్రేమల, ఎం.రూప,వీరిద్దరూ రిమ్స్ ప్రధాన ఆసుపత్రిలో కొలువులు సాధించారు.అదేవిధంగా ఎస్ పద్మిని, జునియర్ లెక్చరర్ గా కొలువు సాధించారు.మాధురి,టిజిటి హిందీ ఉపాధ్యాయులుగా కొలువు సాధించారు. మహే జబీన్,ఈమె కూడా టీజిటి ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా కొలువు సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలశాల,పాఠశాల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

## - ఎమ్మెల్యేను కోరిన ఓ బి సి చైర్మన్

**బెల్లంపల్లి టౌన్, మార్చి 02 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి పట్టణంలోని కాల్టెక్స్ ఏరియా లైవ్ బ్రిడ్జి కింద నూతన డ్రైనేజీ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వార్డ్ కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.కాల్ టెక్స్ ప్రజలు బజారుకు వెళ్లడానికి రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే



సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. బెల్లంపల్లి ప్రజలకు అన్ని విధాలు సహాయ సహకారాలు అందిస్తూ బెల్లంపల్లి డెవలప్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటానని బెల్లంపల్లి ప్రజలకు రుణపడి ఉన్నానని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నెరవేరుస్తానని, వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకేసారి మూడు ఉద్యోగాలు

## - తల్లిదండ్రులు భర్త ప్రోత్సాహంతో 3 ఉద్యోగాలు సాధించాను

**తలమడుగు,మార్చి02,సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లా మావల మండలంలోని వాగాపూర్ గ్రామానికి చెందిన బాలే సుజాత ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించడంతో



హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు. అదిలాబాద్ జిల్లాలోని రాంనగర్ కు చెందిన దేగర్లవార్ ఆశమ్మ గంగన్న (బిఎస్ఎన్ఎల్) దంపతుల కుమార్తె చిన్నప్పటి నుంచి వీళ్ళ ప్రోత్సాహంతో పీజి చేయడం జరిగింది అంతేకాదు సుజాత భర్త బాలే చంటన్న కూడా ఓ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్నారు చదువు విలువ తెలిసిన వ్యక్తి కావడంతో భార్యను అన్నిట్లో ప్రోత్సహిస్తూ ప్రతి ఎగ్జామ్ రాయించడం జరిగింది. బాల సుజాత ఇటీవల రిలీజైన గురుకుల ఫలితాల్లో తన సొంత ప్రణాళికతో సత్తా చాటుతు టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్స్ మ్యాథమెటిక్స్‌లో ఈ మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడంపై కుటుంబ సభ్యులు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా తమకు అర్షద్వానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈయన ప్రస్తుతం బేల కస్తూర్బాలో పీజీ సిఆర్టిగా పనిచేస్తున్నారు. మా అమ్మానాన్నల మా భర్త కోతహంతో ఇదంతా సాధ్యమైందని వారికి నేనెప్పుడూ రుణపడి ఉంటాను అని బాలే సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చదువుకున్న అమ్మాయిలకు తల్లిదండ్రులు భర్త ప్రోత్సాహం ఉంటే నాలాగా ఎంతోమంది ఉద్యోగాలు సాధిస్తారని సూచించారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,మార్చి02, సూర్య మేజర్ న్యూస్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు సహాయక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 500 మంది ఓటర్లుగా ఉండే పరిమితి 1 వేయి 600 మందికి పెంచడం జరిగిందని తెలిపారు. జిల్లాకు సంబంధించి ఓటరు జాబితాలో 583 డూప్లికేట్ ఎపిక్ కార్డులను నిబంధనల మేరకు తొలగించడం జరిగిందని, జిల్లాలో ఓటరు నిష్పత్తి లింగ నిష్పత్తి సానుకూలంగా ఉందని, ఎన్నికల్ పోలింగ్ శాతాన్ని పెంచేందుకు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల జరిగిన శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సందర్భంలో పంపిణీ చేయబడిన ఓటరు స్లిప్పులలో మిగిలిన వాటిపై విచారణ జరిపి ఎ.ఎస్.డి. ఆధారంగా ఓటరు జాబితా సవరించడం జరిగిందని, 18 సం?ల వయస్సు నిండిన వారికి నూతన ఓటు నమోదు కొరకు భారత ఎన్నికల సంఘం సూచనలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీలు తమ పార్టీ తరుపున బూత్ స్థాయి సహాయకులను నియమించి బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో పోలింగ్ కేంద్రం పరిధిలో వయస్సు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించడంతో పాటు ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదిరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపదరావ్ జయంతి వేడుకలు



**సిరికొండ, మార్చి 02 సూర్య మేజర్ న్యూస్**
ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావ్ జయంతి సిరికొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అయిన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నిరూపించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఉపేందర్, సీనియర్ అసిస్టెంట్ ఉమాదేవి, రాజేశ్వర్, అమోల్, వసంతరావు, రవీందర్, రావి, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్



**ఖానాపూర్,మార్చి 02 సూర్య మేజర్ న్యూస్**
ఖానాపూర్ పట్టణం శాంతి నగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి ఆలయ 18వ వార్షికోత్సవ మహోత్సవంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు సుఖ సంతోషలతో ఉండాలని కోరుకున్నారు. ఇందులో వారి వెంట వైస్ చైర్మన్ కావలి సంతోష్ , కౌన్సిలర్స్ నాయకులు జన్నారపు విజయ లక్ష్మి శంకర్ , పరిమి లతా సురేష్ , కంఠం రవి , తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలిస్తున్న ఏపీఓ భీంరావ్



**సిరికొండ,మార్చి 02,సూర్య మేజర్ న్యూస్**
సిరికొండ మండలంలోని కుంట గూడలో శనివారం ఉపాధి హామీ పనులను నర్సరీని పరిశీలించిన ఏపీఓ జాదవ్ భీంరావ్ అయిన మాట్లాడుతూ ఎండాకాలం ప్రారంభమైన ప్రతి నర్సరీలో షెడ్ నెట్ హోం స్టెంట్ ప్లాంట్స్ ద్వారా ప్రజల ఇళ్లల్లో వేసుకునే మొక్కలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడావి గంగాధర్ ఆత్రం గంగారాం గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూనియర్ అధ్యాపకురాలిగా ఎంపికైన అనితకి ఆత్మీయ సన్మానం

**కుబీర్,మార్చ్ 02,సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో ఇంగ్లీష్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికైన శ్రీ సరస్వతి శిశు మందిర్ కుబీర్ పాఠశాల పూర్వ విద్యార్థిని దొంతుల అనిత ను పాఠశాల ప్రబంధ కార్మిక సభ్యులు,ఆచార్య బృందం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యాపీఠం నిర్మల్ జిల్లా అధ్యక్షులు లింగంపల్లి కిషన్,పాఠశాల అధ్యక్ష,కార్యదర్శులు ప్యాట లక్ష్మణ్,పుప్పాల పీరాజి,సిఆర్పి ఆనంద్,ప్రధానాచార్యులు హన్మండ్లు, ఉద్యోగం సాధించిన విద్యార్థిని తండ్రి లింగన్న, ఆచార్యులు,తదితరులు పాల్గొన్నారు.




## సోమవారం అదిలాబాద్ బిజెపి కార్యకర్తల పండుగా రోజు

**తలమడుగు,మార్చి 02 సూర్య మేజర్ న్యూస్**
అదిలాబా జిల్లా కేంద్రానికి 41 ఏళ్ళ తర్వాత ప్రధానమంత్రి జిల్లా కేంద్రానికి రావడం హర్షించదగ్గ విషయమని బిజెపి పార్టీ నాయకుల కార్యకర్తల పండగ రోజని బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు కీలకమని ప్రతి ఒక్కరూ మోడీ సభకు హాజరయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు కాకుండా మోడీ అందరికీ ప్రధానమంత్రిని ఆయనను చూడడానికి ఎవరు వచ్చిన స్వాగతించాలని బిఆర్ఎస్, పార్టీ కాంగ్రెస్ పార్టీ సిపిఐ, సిపిఎం ఏ పార్టీ వాళ్ళు వచ్చిన ఈ సమావేశానికి దగ్గరుండి తీసుకురావాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ మండల అధ్యక్షులు స్వామి బీజేవైఎం అధ్యక్షులు కిరణ్ తాంసి మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి బీజేవైఎం అధ్యక్షులు ఏలేటి కిరణ్ నాయకులు పొచ్చన్న దేవన్న ప్రేమేందర్ రెడ్డి సంతోష్ ధనుంజయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## గోదావరి వద్ద భక్తులకి ఇబ్బంది కాకుండా చూడాలి

### - హిందూ ఉత్సవ సమితి ఖానాపూర్

**ఖానాపూర్, మార్చి 02 సూర్య మేజర్ న్యూస్**
ఖానాపూర్లోని గోదావరి నది వద్ద హిందూ ఉత్సవ సమితి వారు సమావేశం అయి,అధ్యక్షులు మంత్రరాజం సురేష్ మాట్లాడుతూ వచ్చే నెల 8 వ తేదిన జరుగబోయే మహాశివరాత్రి పర్వదిన్నాన్ని పురస్కరించుకొని గోదావరి నది వద్ద భక్తులు విశేషంగా అధిక సంఖ్యలో పవిత్ర స్నానాలు చేయడం జరుగుతుందని, కాని గోదావరి నదిలో నీరు పూర్తిగా లేక మడుగులుగా ఏర్పడి విపరీతంగా చెత్త పెరుకపోయి వుందని అన్నారు ,స్థానిక ఎమ్మెల్యే శ్రీ రాం సాగర్ ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుండి నీటిని పండగకు ఒక రోజు ముందు వదిలేలా చూడాలన్నారు. అలాగే నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మెన్ చిన్నం సత్యం గోదావరి వద్ద చెత్తను తీపించి నది వద్ద మోరి నీళ్ళు లికేజిలను మరమ్మతు చేపించాలన్నారు. ఈ కార్యక్రమములో హిందూ ఉత్సవసమితి వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు ,ప్రధానకార్యదర్శి శెట్టి శ్యాంమోహన్ రావు , ఉపాధ్యక్షులు బిసి రమేష్ ,చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు .



# బెల్లంపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**బెల్లంపల్లి, మార్చి 2, సూర్య మేజర్ న్యూస్:** మెగా డీఎస్సీ టీచర్ నోటిఫికేషన్ 11వేల ఉద్యోగాలు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ మాంచెరియల్ జిల్లా అధ్యక్షుడు ఆదర్శ్ వర్ధన్ రాజు ఆధ్వర్యంలో బెల్లంపల్లి గ్రంధాలయం ఎదుట నిరుద్యోగులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ వర్ధన్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 70 రోజుల్లో 11 వేల మెగా డీఎస్సీ టీచర్ నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని నిరుద్యోగులు ఈ రోజు హర్షం వ్యక్తం చేయడం జరిగింది అని అన్నారు. మొన్నటికి మొన్న 25 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ రోజు 30 లక్షల మంది నిరుద్యోగులు ఓటు వేయడం వలనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అని అన్నారు. నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో నిరుద్యోగుల పాత్ర చాలా ఉంది అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నిరుద్యోగులు చాలా మోస పోయారు అని గుర్తు చేశారు. ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని బిఆర్ఎస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేసి అప్పుడు 10 సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది అన్నారు. అప్పటి ప్రభుత్వంలో ఉద్యోగాలు అన్ని కోర్టు పెండింగులో సాగాయి అని అన్నారు. మరియు ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ఆత్మహత్య లు చేసుకున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ధైర్యం వచ్చింది అని త్వరలో కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎనగందుల వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు ముద్దం శివ ప్రసాద్, టౌన్ ప్రెసిడెంట్ హాజి బాబా, తాండూర్ మండల్ ప్రెసిడెంట్ రవి యాదవ్, మండల్ జనరల్ సెక్రటరీ రాజలింగు, బాలకృష్ణ, అక్షిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ జయంతి వేడుకలు



**ఆదిలాబాద్,మార్చి02,సూర్య మేజర్ న్యూస్** గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను,శనివారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో
### పండ్లు పంపిణీ చేసిన ఐఎన్టీయూసీ నాయకులు



**శ్రీరాంపూర్, మార్చ్ 2, సూర్య మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా పట్టణంలోని శ్రీ సాయి దృష్టి అందుల పాఠశాల, వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన ఐఎన్టీయూసీ నాయకులు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకరరావు, ఎస్.ఆర్.పి త్రీ గని ఫిట్ సెక్రటరీ పెట్టం శ్రీనివాస్, నాయకులు కలవని శ్యామ్ గరిగాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**బెజ్జూర్,మార్చి 02,సూర్య మేజర్ న్యూస్:** బెజ్జూర్ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ తమ హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నదని,200 యూనిట్ల ఉచిత కరెంటు,రూ. 500/- లకే వంటగ్యాస్ ఇలాంటి పథకాలను అమలు చేయడంతో పాటు త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ కూడా అమలు చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్ అన్నారు. అనంతరం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు,కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీకి,సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బూస శంకర్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆత్రం రాజారాం,నాయకులు విష్ణుమూర్తి,సత్తయ్య,హన్మంతు,అంకులు,రషీద్,దాసు పాల్గొన్నారు.

## కుబీర్‌లో అడెల్లి పోచమ్మ ఆలయ అభివృద్ధి కొరకు సేకరించిన విరాళం అందజేత



**కుబీర్,మార్చ్ 02,సూర్య మేజర్ న్యూస్** కుబీర్ గ్రామ అడెల్లి పోచమ్మ ఆలయ అభివృద్ధి కొరకు విరాళాల సమన్వయకర్తగా పనిచేస్తున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరి విరాళాల ద్వారా సేకరించిన 37,347 రూపాయలను శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆలయాల అభివృద్ధి కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగం నాగలింగం, పోగుల బాబు,వడ్ల దాసు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆటవి శాఖ అధికారులు కక్ష పూరితంగా వ్యవహరించడం దుర్మార్గం
### -కోలాం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భీంరావు

**వాంకిడి,మార్చ్02,సూర్య మేజర్ న్యూస్,** అటవి శాఖ అధికారులు కొలాం ఆదివాసీల పట్ల కక్ష పూరితంగా వ్యవహరించడం దుర్మార్గపు చర్య అని కొలాం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భీంరావు. రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు సీడం అన్నిగా అన్నారు. శనివారం వాంకిడి మండలంలోని రింగారేట్ గ్రామాన్ని కొలాం సంఘం నాయకులు సందర్శించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటి వల కాగజ్నగర్ మండలంలోని దరిగాం అటవి ప్రాంతంలో రెండు పులులపై విషప్రయోగం చేసి చంపారన్న నెపంతో రింగారేట్ గ్రామానికి చెందిన ఇద్దరిని అరెస్ట్ చేయగా ఈ మధ్యకాలంలో బెయిల్ పై విడుదల అయ్యారని, ఆటవి శాఖ అధికారులు హైకోర్టులో సవాల్ చేసి బేయిల్ రద్దు చేయించి మళ్లీ అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. ఇది కక్ష్య పూరితంగానే చేసిన చర్యగా ఖండిస్తున్నామన్నారు. పులులను హతమార్చిన ఘటనలో నిందితులుగా భావిస్తున్న రింగరేట్ కు చెందిన కోవ గంగు, ఆత్రం జల్పత్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల తీవ్ర ఉద్యామాలు చేపడతామని హెచ్చరించారు. విచారణ పేరుతో కొలాం గిరిజనులను ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలాం సంఘం రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆత్రం తిరుపతి,నాయిలు ఆత్రం జల్పత్ రావు,కుమ్రం సందిప్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి
### - బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి రఘునాథ్

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 2,సూర్య మేజర్ న్యూస్:** ఈ నెల 4న ఆదిలాబాద్ లో జరబోయే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆదిలాబాద్ జిల్లాకు మొదటి సారిగా వస్తున్న ప్రధానమంత్రి స్వాగతం పలుకుతున్నామన్నారు. ఈ సభకు ప్రజలు ,బీజేపీ కార్యకర్తలు మరియు నాయకులు అధికసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కొప్పు భాష, పార్లమెంట్ కో కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, ఆదిలాబాద్ మాజీ జిల్లా పరిషద్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, చెన్నూర్ నియోజకవర్గ ప్రభారి పుప్పాల శివాజీ,దుర్గం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయండి

## కొమరం భీం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 4న దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రానున్నారని, సభను అందరూ జయప్రదం చేయాలని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ కోరారు. శనివారం రోజు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మొదటిసారిగా దేశ ప్రధాని ఉమ్మడి జిల్లాకు రానున్నారని, ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ఆయన వివరించారు. అదేవిధంగా కొమరం భీమ్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన పనులను పరిశీలిస్తారుఅన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో జిల్లా నుండి సమర శంఖం పూరిస్తారని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత చిరకాల వాంఛ అయోధ్య రామాలయంలో రామాలయ నిర్మాణం జరిగిందని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ దేశానికే కాదు ప్రపంచం లో పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని ఈ విషయాన్ని దేశ ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు. దేశ అభివృద్ధిలో రాష్ట్ర అభివృద్ధిలో వివిధ పథకాల ద్వారా ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం సాయి శక్తుల కృషి చేస్తామని కార్యకర్తలను ఉద్దేశించి ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెర్ల మురళీధర్, మాజీ దళిత మూర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి, సప్త శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ,సూర్యప్రకాష్ మండల అధ్యక్షులు శ్రీధర్, శ్రీనివాస్, శ్రవణ్ గౌడ్,, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సుచిత్, రత్నం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు జన్మదిన వేడుకలు

**శ్రీరాంపూర్, మార్చ్ 2, సూర్య మేజర్ న్యూస్:**

దుద్దిళ్ల శ్రీపాదరావు జన్మదినం సందర్భంగా శనివారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ



కీర్తిశేషులు దుదిల్ల శ్రీపాదరావు ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి మూడుసార్లు మంథని నియోజకవర్గం నుంచి గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గా పనిచేశారు. మన మధ్యనే ఉంటూ, వారి కష్ట నష్టాలు తెలుసుకొని వారిని అభివృద్ధి పథంలో నడిపిన మహోన్నత వ్యక్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ నాయకులు ముష్క సమ్మయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా ప్రెసిడెంట్ కే వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ ఓ టు జి ఎం వి పురుషోత్తం రెడ్డి, ఏటీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం పర్ టీ అరవిందరావు, ఏరియా సర్వే అధికారి వెంకటేశం, పర్చేజ్ ఎస్ ఇ చంద్రశేఖర్, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, జియాలజిస్ట్ శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, సీనియర్ పిఓ గౌస్ పాషా, , జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నస్పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో

నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని గౌరవ చైర్ పర్సన్ సురిమిల్ల వేణు, మున్సిపల్ కమీషనర్ సతీష్ మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ (దివంగత) దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని "స్టేట్ ఫంక్షన్"గా జరుపుకోవాలని రాష్ట్ర



ప్రభుత్వం నిర్ణయించింది కనుక ప్రభుత్వ ఆదేశానుసారముగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమములో గౌరవ కౌన్సిలర్ చిడం మహేష్ ,ఆర్ ఓ సతీష్ , మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉంది

### - భారీగా భవ్య దివ్య శోభయాత్ర

**గుడిహత్నూర్,మార్చి02,మేజర్ సూర్య న్యూస్**

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని నారాయణ మహారాజ్ అన్నారు శనివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గల పోచమ్మ ఆలయం నుండి శివాలయం వరకు సనాతన సేవాసమితి కార్యకర్తలు ఏకరూప దుస్తులు ధరించి జై శ్రీరామ్ అంటూ కాలినడకతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం మాన్నాపూర్ గ్రామంలోని పరమహంస సద్గురు పూలాజి బాబా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సనాతన ధర్మసేవా సమితి స్థాపన కార్యక్రమంలో భాగంగా ధర్మ ప్రతిష్టాపన కోసం యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం అనేది మతానికి సంబంధించినది కాదని, దైనందిక జీవితంలో సన్మార్గంలో నడవాలని సూచించే గొప్ప ధర్మమని అన్నారు. సనాత ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,అందుకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సోపాన్ మహారాజ్,ఆర్ఎస్ఎస్ కార్యవహ దిగంబర్, అజ్మీరా బాభితాయి,బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్,సినీనటులు అభినవ్ సర్దార్,హిందువాహిని జిల్లా అధ్యక్షులు ఆర్యన్ మహారాజ్, సనాతన ధర్మ సేవా సమితి మండల సభ్యులు పస్పూరే బాలాజీ,గందేవార్ శ్రీనివాస్, చందాపురే ఆకాష్, గుడిహత్నూర్,ఇచ్చోడ,సిరికొండ,ఇంద్రవెల్లి మండలాల యువకులు పాల్గొన్నారు.







### ప్రధాని నరేంద్ర మోడీ సభను

## విజయవంతం చేయండి

### -బీజేపీ జెండా మోసిన వారికే పార్లమెంటు టికెట్ కేటాయించాలి



**ఖానాపూర్, మార్చి02,మేజర్ సూర్య న్యూస్**

ఈ నెల 4న అదిలాబాద్ కు విచ్చేస్తున్న నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని ఖానాపూర్ బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు బిజెపి ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపి టికెట్ ను పార్టీ కోసం నిరంతరం కష్టపడే వారికి కేటాయించాలని కోరారు. ఇతర పార్టీల నుండి టికెట్ కోసం వచ్చి చేరిన వారికి టికెట్ ఇవ్వొద్దని అన్నారు అదే విధంగా అలాంటి ఆలోచనను అధిష్టానం మరియు నాయకులు విరమించుకోవాలని కోరారు. ఉమ్మడి అదిలాబాద్ పూర్తిగా రాబోయే రోజుల్లో కాషాయ మయం అవుతుంది అని అన్నారు. అదిలాబాద్ ఎంపి గ బీజేపీ అభ్యర్థిని గెలిపించుకుని మోడీ కి బహుమతిగా అందిస్తామన్నారు. ఇందులో బీజేపీ నాయకులు రమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి ఒకరి ఆత్మహత్య

**బెజ్జూర్,మార్చి02,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని ఇందిర్గాం గ్రామానికి చెందిన కావిడే నవనీత (19) అనే యువతి కడుపు నొప్పి భరించలేక గడ్డి మందు తాగి శనివారం మృతి చెందింది. ఈమె ఫిబ్రవరి 21వ తేదీన గడ్డి మందు తాగగా చికిత్స నిమిత్తం కుటుంబీకులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలికి ఇటీవలే వివాహ నిశ్చితార్థం కూడా అయినట్లు స్థానికులు తెలిపారు. మృతురాలి తండ్రి దేవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.



నవనీత ( ఫైల్ ఫోటో )

## ప్రధాన మంత్రి మోడీ విజయ సంకల్ప సభను విజవంతం చేయండి

**పెంచికల్పేట్,మార్చి02,సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్పేట్ మండలంలోని శనివారం బి.జె పి మండల అధ్యక్షులు జునగరి మధుకర్ ఆధ్వర్యంలో విజయ సంకల్ప సభ యాత్రలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన సోమవారం రోజున ఆదిలాబాద్ లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో విజయసంకల్పయాత్ర కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా మన పెంచికల్పేట్ మండలం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు మరియు ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రా చారి ,జిల్లా కోశాధికారి అరుణ్‌లోయ,బీజేపీ నాయకులు నగేష్, మొగిలి బేమయ్య,దెబ్బిటి మహేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.



# నవభారత్ సాక్షరతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

( మొదటి పేజీ తరువాయి )



స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు వచ్చే వాలంటీర్ల ద్వారా నిర్వహించబడుతుందని, ఓ.ఎల్.టి.ఎ.ఎస్. (ఓల్టాస్) అనే డిజిటల్ యాప్ ద్వారా సేవ అందించే వాలంటీర్, సేవ పొందే నిరక్షరాస్యులు అందరూ స్వచ్ఛందంగా / రానున్న రోజుల్లో నిర్వహించబోయే సర్వేలో నిర్వహణ అధికారి ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి అక్షరాస్యుడు కనీసం ముగ్గురు / నలుగురు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడాన్ని బాధ్యతగా తీసుకొని తమ వంతు కృషి చేయాలని, ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నవభారత్ సాక్షరత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చైర్మన్, జిల్లా విద్యాశాఖ అధికారి మెంబర్ కన్వీనర్ గా, వయోజన విద్య ఉప సంచాలకులు లైజన్ అధికారిగా వ్యవహరిస్తారని, జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి కె.చిన్నయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి గంగారాం, జిల్లా వయోజన విద్య అధికారి/లైజన్ అధికారి పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

### వైభవంగా తలమడుగు

# శ్రీనివాసుడి కళ్యాణ వేడుకలు

**...వేలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తులు... గోవిందా గోవిందా అనే జపం తిరుపతి ఏడుకొండల స్వామి వారికి వినిపించేలా భక్తుల కోలాహలం**



**తలమడుగు,మార్చి02,సూర్య మేజర్ న్యూస్**

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి అదిలాబాద్ జిల్లా నుంచి అదే విధంగా పక్కనే ఉన్న మహారాష్ట్ర నుంచి కూడా అనేకమైన భక్తజనులు విచ్చేసి స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని వారి వారి మొక్కులను తీర్చుకోవడం జరిగింది. శనివారం రోజంతా దైవమార్గంలోనే ఉంటూ చిన్న పెద్ద ముసలి ముతక ప్రతి ఒక్కరు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తూ అనంతరం చివర సాయంత్రానికి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం తలమడుగు గ్రామ పురవీధులలో తిప్పడం జరిగింది. ఈ రథోత్సవం



చూడడానికి వేలాది సంఖ్యలో భక్తులు రథోత్సవాన్ని చూడడానికే రావడం ఇక్కడ విశేషం చిన్న పెద్ద అనే తేడా లేకుండా మహిళలు దాండి పాటలకు అదేవిధంగా భక్తి పాటలకు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ వచ్చే భక్తులను అలరిస్తూ స్వామివారిని అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవ వేడుకలను పూర్తి చేశారు. అదేవిధంగా ఆలయ కమిటీ వాళ్ళు వచ్చే భక్తులు ఫోటోలు దిగడానికి సెల్ఫీ పాయింట్ ను ఏర్పాటు చేయగా వచ్చిన యువకులు పెద్దలు ప్రతి ఒక్కరు సెల్ఫీలు తీసుకొని సోషల్ మీడియాలో ఫోటోలతో పాటు జై శ్రీమన్నారాయణ నామకరణం పోస్టులు చేస్తూ వాళ్ల సంతోషాన్ని చాలా మంది సోషల్ మీడియాలో పంచుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు పూర్తిస్థాయిలో సదుపాయాలు చేసి భక్తులు స్వామివారిని దర్శించుకునేలా అన్ని సదుపాయాలు చేయడం జరిగింది. అనంతరం స్వామిని దర్శించుకున్న తర్వాత అక్కడ నిర్వహించిన జాతరలో సంతోషంగా అహ్లాదకరంగా గడుపుతూ కావలసిన వస్తువులను భక్తులందరూ కొనుక్కొని ఎవరి ఇంటికి వాళ్ళు వెళ్లిపోవడం జరిగింది. ఈ జాతర వేడుకల్లో ఎలాంటి సమస్యలు రాకుండా ఆలయ కమిటీ ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని సదుపాయాలు వచ్చిన భక్తులకు కల్పించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా క్రికెట్ మరియు కబడ్డీ పోటీలలో గెలుపొందిన జట్టులతో బహుమతులను అందజేశారు.



### శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ

## వార్షికోత్సవంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే

**భైంసా,మార్చ్ 02,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం కామోల్ గ్రామంలో జరిగిన శ్రీ మహా పోచమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా ప్రజలు ఐక్యమత్యంతో ఉండాలన్నారు. మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మురుగు కాలువల అభివృద్ధికై సి.సి రోడ్డు డ్రైనేజీ,భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం ఆయనను ఆలయ కమిటీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇందులో జడ్పిటిసి లు,మండల వైస్ ఎంపీపీ,ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు,మండల నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు,భక్తులు ఉన్నారు.

### ఈ నెల 5న బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

**నిర్మల్ మార్చి, 2, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ నెల 5వ తేదీన నిర్మల్ లో జిల్లా వెల్ఫేర్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ ఫేర్, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రామ్ నగర్ లోని ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

### ఆల్ ఇండియా కోల్ మైన్స్ 2019-20 స్టార్ రేటింగ్స్ లో ఆర్కే-1 ఎ గని కి 5వ స్టార్ రేటింగ్

**రామకృష్ణాపూర్, మార్చి 02, సూర్య మేజర్ న్యూస్.**

ఆల్ ఇండియా కోల్ మైన్స్ లో 5 స్టార్ రేటింగ్ లో 2019-2020కి గాను మందమర్రి ఏరియా ఆర్కే-1 ఎ గని ఎంపికయినా సందర్భంగా,,5 స్టార్ రేటింగ్ రావడం కొరకు కష్టపడ్డ ఆర్-1 ఎ గని ఉద్యోగులకు జ్ఞాపికలను అందజేశారు, ఈజ్ఞాపికలను ఆర్కే-1 ఏ గని ఏజెంట్ గోవిందరావు, గని మేనేజర్ బి. జయంత్ కుమార్, చేతుల మీదుగా ఉద్యోగులకు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్కే-1 ఏ గని ఫిట్ సెక్రటరీ సురమళ్ళ వినయ్ కుమార్, హెడ్ ఓవర్‌మెన్ నెల్లి సదయ్య, సీనియర్ అసిస్టెంట్ విక్రమ్, ఆఫీస్ సిబ్బంది సహృదయ్, తరున్ తదితరులు పాల్గొన్నారు.

### భైంసాలో గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**భైంసా,మార్చ్ 02,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని కిసాన్ గల్లిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్ ను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు 200 యూనిట్ల కంటే ఎక్కువగా విద్యుత్ ను ఉపయోగించినట్లయితే అందులో నుంచి 200 యూనిట్లను తీసివేసి మిగతా బిల్లులు తీసుకునేలా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో భైంసా మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్,స్థానిక కౌన్సిలర్ గాలి రవి,అసెంబ్లీ కన్వీనర్ తాడే వార్ సాయినాథ్,బీజెపి పట్టణ అధ్యక్షులు మల్లేష్, అల్లెం దిలీప్,గౌతం పింగ్లే,కోర్వ శ్రీకాంత్,పట్టణ భాజాపా నాయకులు,కార్యకర్తలు,విద్యుత్ అధికారులు ఉన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయండి

**-భైంసా మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండారి అశోక్**

**భైంసా,మార్చ్ 02,సూర్య మేజర్ న్యూస్**

మార్చ్ 4వ తేదీన ఆదిలాబాద్ జిల్లాకు ప్రధాని నరేంద్ర మోడీ



పాల్గొని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని భైంసా మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండారి అశోక్ తెలిపారు. అంతేకాకుండా భైంసా మండలంలోని యువకులు,రైతులు మరియు మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, మార్చి 02, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆదేశానుసారం మార్చి 2 శనివారం శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ముందుగా మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ స్వర్గీయ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మురళీ కృష్ణ, ద వార్డ్ కౌన్సిలర్లు పోలం సత్యనారయణ, పనస రాజయ్య, ఎర్రవెల్లి రాజేష్, బెంగీ శివ కిరణ్, కార్యాలయ సిబ్బంది అధికారులు, సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు

**వేమనపల్లి ,సూర్య మేజర్ న్యూస్**

మాజీ స్పీకర్ దుద్దిల శ్రీపాద రావు జయంతి వేడుకలను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా మన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు కార్యక్రమంలో ఎంపీఓ శ్రీపతి బాబురావువేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ,నీల్వాయి మాజీ సర్పంచ్ గాలి మధు, పూర్ణచంద్రరెడ్డి, వేమనపల్లి మాజీ సర్పంచ్ తోకల రామ చంద్రం, చెన్నూరి పురుషోత్తం,మంత్రి రమేష్,నైమ్‌లి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిఐ గా బాధ్యతలు స్వీకరించిన శశిధర్ రెడ్డి

**మందమర్రి టౌన్, మార్చి 2, సూర్య మేజర్ న్యూస్.**



మందమర్రి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా కే శశిధర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సిఐగా విధులు నిర్వహించిన జి మహేందర్ రెడ్డి వరంగల్ కమీషనరేట్ పరిధిలోని పాలకుర్తి కి బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో విధులు నిర్వహించిన కే శశిధర్ రెడ్డి మందమర్రి సర్కిల్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛకు హాని కలిగే విధంగా ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ నియమ నిబంధనలు పాటించాలని వారు సూచించారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తామని, సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తానని, ఎదైనా సమాచారం ఉంటే నేరుగా తనకు తెలపాలని, లేదంటే 100 కు కాల్ చేయవచ్చని సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన సహాయ కేంద్రం ఏర్పాటు

**మందమర్రి టౌన్, మార్చి 2, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా పాలన సహాయ కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ తెలిపారు. శనివారం మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇంతకుముందు నిర్వహించిన ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలలో తప్పులు ఉంటే సరిదిద్దడానికి సహాయ కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలకు లబ్ధిదారుల పేరు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులో ఏమైనా మార్పులు చేర్పులు చేయాలంటే దరఖాస్తుదారులకు సహాయ కేంద్రంలో అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా కొత్తగా ప్రజాపాలన దరఖాస్తులు సైతం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చిర్రకుంట సర్పంచ్ కొమురయ్య పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కమిషనర్ కు ఘనంగా వీడ్కోలు

**మందమర్రి టౌన్, మార్చి 2, సూర్య మేజర్ న్యూస్.**

నాలుగు సంవత్సరాల పాటు పట్టణ మున్సిపల్ కమిషనర్ గా నిస్వార్థంగా పట్టణ ప్రజలకు సేవలందించిన గద్దె రాజు రామగుండం మున్సిపాలిటీకి బదిలీ కావడంతో శనివారం మందమర్రి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నేతలు మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్ ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్, లక్ష్మణ్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకాన్ని బిల్లు తీసి ప్రారంభించిన ఎంపీపీ బర్ల మానస హరీష్ రెడ్డి

**సోన్, మార్చి 2 సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలలో గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకాన్ని బిల్లు తీసి శనివారం ఎంపీపీ బర్ల మానస హరీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బర్ల మానస హరీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఆరు ఉచిత పథకాలను తెలంగాణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకంలో 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించిన వినియోగదారులకు సున్న బిల్లులు వస్తాయని, 200 యూనిట్ల కంటే అధికంగా విద్యుత్ వినియోగిస్తే మొత్తం బిల్లు కట్టాల్సి ఉంటుందని మండల ఏ ఈ శ్రీనివాస్ అన్నారు. ప్రజలు ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్ పథకాన్ని వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, విద్యుత్ మండల ఏఈ శ్రీనివాస్, నాయకులు బర్ల హరీష్ రెడ్డి, గడ్డం నర్సయ్య, నరేష్, దాసరి శ్రీనివాస్, హైమద్, రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**సారంగాపూర్ మార్చి 2 సూర్య మేజర్ న్యూస్**



సారంగాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉమ్మడి ఏపీ శాసనసభ మాజీ స్పీకర్ డి. శ్రీపాదరావు జయంతిని నిర్వహించారు. శ్రీపాదరావు జయంతి సందర్భంగా శనివారం సారంగాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి ఎంపీపీ సవితభాయ్ మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లోజి నరసయ్య ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పలు శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక సీట్లు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉంటున్న ఆత్రం సుగుణ**

**సోన్, మార్చి 2 సూర్య మేజర్ న్యూస్:**

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధిక సీట్లు వచ్చేట్లు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడబోతున్న సుగుణ అన్నారు. మండల కేంద్రంలో శని వారం ఆత్రం సుగుణ పర్యటించి, విలేకరుల సమావేశంలో ఆత్రం సుగుణ మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల అభివృద్ధి కొరకు ఎల్లవేళలలా అందరికి ఆసరగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రం లో ఎలాగైతే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, దాని కోసం మనం అందరం అహర్నిశలు శ్రమించాలని అన్నారు. త్వరలో జరగబోయే లోక్ సభ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న వ్యక్తిని అధిష్టానం ఆశీస్సులతోనే నియోజకవర్గం పరిధిలో ఉన్న గ్రామ గ్రామాలు తిరుగుతూ ప్రజలందరినీ కలుస్తూ వస్తున్నానాని, మీ అందరి సహాయ సహకారాలు తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసే భాగ్యం కల్పించాలని నా గెలుపు కొరకు మీరందరూ పూర్తి మద్దతుగా ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి,సాయన్న, రాజ నరసింహారెడ్డి, కిషన్ రెడ్డి,రాజేశ్వర్, హాజరుద్దీన్, వినోద్,లింగన్న,అరె సాయి కుమార్, బర్మదాసు, గడ్డం స్వామి తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా చెక్కు అందజేత

**కౌటాల మార్చి 2 సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ గ్రామీణ బ్యాంకు కౌటాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద 436 రూపాయలు కట్టి అనారోగ్య కారణాల వలన మరణం పాలైన కన్నెపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి నికోడె లక్ష్మి భర్త శ్యామ్ రావు కు ఎస్బిఐ లైఫ్ సంస్థ ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల బీమా పరిహారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు, కౌటాల శాఖ మేనేజర్ నరసింహస్వామి శనివారం అందజేషారు. కౌటాల శాఖ యందు ఖాతాలు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరు ఇటువంటి బీమాను చేసుకోవడం వలన దురదృష్టవశాత్తు మరణం సంభవించిన యెడల వారికి బీమా సౌకర్యం ఉంటుందని అందరూ తప్పకుండా బీమా చేసుకోవాలని ఆయన తెలియజేశారు. బ్యాంకు ద్వారా అందించబడే వివిధ ఇన్సూరెన్స్ పొదుపు పథకాలను అందరూ వినియోగించుకొని తద్వారా లభించే సౌకర్యాలను పొందగలరని, తమ తమ కష్టార్జితాలైన సొమ్మును ప్రైవేటు వ్యక్తుల దగ్గర కాకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌటాల శాఖలో పొదుపు చేసుకోవడం వలన సక్రమమైన వడ్డీని అందివ్వడం జరుగుతుందని మేనేజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌటాల శాఖ క్షేత్రాధికారి మనోహర్, అకౌంటెంట్ రాజేష్, క్యాషియర్లు గోపీ, భాస్కర్ , బ్యాంకు మిత్ర నీరజ మొదలగు వారు పాల్గొన్నారు.

## సీనియర్ అంతర్ జిల్లాల క్యారమ్ టోర్నమెంట్

**బెల్లంపల్లి టౌన్, మార్చి 2 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 12 వ తేదీ వరకు హైదరాబాద్ లోని మన్సూరాబాద్ లోని కమ్యూనిటీ హాల్ లో సీనియర్ అంతర్ జిల్లాల క్యారమ్ టోర్నమెంట్ జరుగుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్. బాలరాజు,ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. రాజన్న తెలిపారు. పురుషులు, మహిళలు, వెటరన్ విభాగాల్లో ఈ పోటీలు వుంటాయన్నారు. తమ ఎంట్రీలను ఈ నెల 6 వ తేదీలోగా పంపాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జాతీయ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు. వివరాలకు 9440010404 సెల్ ఫోన్ ను సంప్రదించాలని వారు కోరారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**నిర్మల్ మార్చి 2, సూర్య మేజర్ న్యూస్**



పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని నిర్మల్ జిల్లా వైద్యధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. నిర్మల్లోని బంగల్పేట్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు బాధ్యతగా ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు అధ్యాపకుల ప్రచారం

**నిర్మల్ మార్చి 2, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యను అందించే అధ్యాపకులు ఉన్నారని ప్రిన్సిపల్ డాక్టర్ జె భీమారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద శనివారం ప్రచారం చేపట్టారు. కళాశాలలో అన్ని కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఇంటర్ పూర్తయిన తర్వాత డిగ్రీ ప్రవేశాల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు.



ఘనంగా మాజీ శాసనసభ స్పీకర్

## శ్రీపాదరావు జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్, మార్చి 2, సూర్య మేజర్ న్యూస్.**

**జీఎం కార్యాలయంలో...**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్, మంథని మాజీ శాసనసభ్యులు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజల మనిషిగా పేరు ప్రఖ్యాతలు గావించారని సింగరేణి ఏరియా జీఎం



ఏ మనోహర్ తెలిపారు. శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని శనివారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించుకోవడం సంతోషదాయకమని, ప్రజా ప్రతినిధిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడిశ్వర్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసి నాయకుడు సాంబశివారెడ్డి, డివైపిఎం ఎండి ఆసిఫ్, జిఎం కార్యాలయ హెచ్ఓడి లు, ఏరియా ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పురపాలక సంఘం కార్యాలయంలో...**

మంథని శాసనసభ ఎమ్మెల్యేగా సుదీర్ఘ కాలం సేవలందించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా ప్రజలకు స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు చేసిన సేవలు మరువలేనివని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శనివారం శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి వచ్చిన శ్రీపాదరావు శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగి పేద ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. 1984 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గం నుండి పోటీ చేసి విజయం సాధించిన ఆయన అనంతరం జరిగిన ఎన్నికల్లో మూడుసార్లు విజయం సాధించి, శాసనసభ స్పీకర్ గా సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సునీత, అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, సానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి, జూనియర్ అసిస్టెంట్లు ఎండి సోయలుద్దీన్, బి ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏనుగు రఘురాం, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, ఈ రవీందర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎంపిడిఓ కార్యాలయంలో...**

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి గుర్రం మంగా శ్రీనివాస్ గౌడ్, ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, ఎంపిఓ బి బీరయ్య, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల పూర్తి చిత్తశుద్ధి ఉంది

**భైంసా,మార్చ్ 02,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపుమేరకు ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ఆదేశానుసారం యువజన కాంగ్రెస్(ఐవైసి)ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి,టిపిసిసి



అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు పెద్దపీట వేస్తుందని, నిరుద్యోగుల పట్ల పూర్తి నిబద్ధత కలిగి ఉందని,దానికి నిదర్శనమే మెగా డీఎస్సీగా వారు గుర్తు చేశారు. ఉద్యోగ కల్పనలో ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, అర్హులైనటువంటి అభ్యర్థులకు ఉద్యోగ కల్పన ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11వేల 62 పోస్టులను భర్తీ చేయడానికి ఆదేశాలు ఇవ్వడం చాలా శుభసూచకమని,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి అటల్ దేవిదాస్,ఎస్సీసెల్ రాష్ట్ర నాయకులుశంకర్ చంద్రే,ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు అంజద్ షేక్,మహమ్మద్ షఫీ,లోకేశ్వరం మండల అధ్యక్షులు శ్రీనివాస్,ముధోల్ మండల అధ్యక్షులు, భైంసా పట్టణ అధ్యక్షులు మూయిన్ అహ్మద్,తానుర్ మండల అధ్యక్షులు మధుపటేల్,బాసర మండల అధ్యక్షులు ఆత్మ రామ్,కుబీర్ మండలం అధ్యక్షులు మహేందర్ రెడ్డి,కుంటాల మండల అధ్యక్షులు, నర్సాపూర్ మండల అధ్యక్షులు నకిడి నవీన్,చాట్ల సాయినాథ్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు

**నిర్మల్ మార్చి 2, సూర్య మేజర్ న్యూస్**

ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు అని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శ్రీపాదరావు చేసిన మంచి పనులే ఆయనను జనాల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేశాయని, నేటి తరానికి ఆయన ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలు, లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. 1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందినా మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించాడన్నారు. అమ్మమ్మ నివాసముండే నాగపూర్ లో పుట్టిన ఆయన ప్రాథమిక విద్య ధన్వాడ గ్రామంలో చేసి,





ఎస్.ఎస్.సి వరకు మంథనిలో చదివారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం చేశారని, న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో నాగపూర్ లో ఎల్.ఎల్.బి. పూర్తి చేసి చేసారని అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ గంగయ్య, డీవైఎస్ఓ నాఫెఖాన్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన అఖండ హరినామ సప్తహం

**ముధోల్,02మార్చ్,సూర్య,మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్‌లోని శ్రీ పశుపతినాథ్ ఆలయ ప్రాంగణంలో శనివారం గ్రామ వీడిసి ఆధ్వర్యంలో అఖండ హరినామ సప్తహం ప్రారంభ మైంది. ముందుగా భజన దిండులు భజన కీర్తనలతో మహాలక్ష్మి ఆలయం నుండి శ్రీ పశుపతి ఆలయం ర్యాలీగా వెళ్లి భజనలను చేశారు. అనంతరం మాధవ్ బోర్గడికర్ మహారాజ్ ఆధ్వర్యంలో గథా భజన కీర్తనలను చేశా రు. గురువులకే గురువులైనటువంటి బాలాజీ,రాందాస్,దిగంబర్ గురివుల సమక్షంలో ఈ సప్తహం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ వీడిసి సభ్యులు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా గ్రామస్తుల సహకారంతో అఖండ హరినామ సప్తహం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో వచ్చిన భజన దిండులు భక్తులకు తాలూకా మున్నూరు కాపు అధ్యక్షులు రోళ్ల రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ఘనంగా ఎక్స్ ప్లోరిక

**ముధోల్,02.మార్చ్,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో సైన్సుదినం (రబింద్రా) ఎక్స్)ను ఘనంగా నిర్వహించారు. ఇందులో 350కి పైగా నమూనాలు, వర్కింగ్ మాడల్స్, 3డి షో, రోబోటిక్, హర్రర్రూమ్, మెల్టింగ్ బ్యూటి, లైబ్రరి, సెల్ఫిపాయింట్, చంద్రయాన్, లాంటి ఎన్నో రూపొందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డా. నరేష్, గురుకృపావోకేషనల్ చైన్,రామకృష్ణ గౌడ్, ప్రిన్సిపలాసాయినాథ్, న్యూ లైస్పిటల్ వైద్యులు, సిబ్బంది,భాష్యం(ఆషా),హైందవిబ్రహ్మణ్గాంవ్) శ్రీవిద్య వాగ్దేవి,



వివేకానందా(తానూర్), ముధోల్లోని కస్తూర్బ, ఉర్దూ మీడియం,శిశువుందిర్, లిల్లి ఫ్లవ్ర్ అవర్మార్), లిటిల్వర్(నవీపేట్) మొదలగు పాఠశాలల విద్యార్థులు, తఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, గొల్లమాడు, కల్లూరు, కుంటాల పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, ముధోల్. ఎస్సై సాయికిరణ్, వాసవి పాఠశాలలజీనామాణికాన్, రబింద్రా విద్యార్థుల తల్లిదండ్రులు విచ్చేశారు. అతిథులందరిని పాఠశాల యాజమానం సన్మానించారు. అతిథులందరు రబింద్రా ఎక్స్పోరికా పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. చాలా అద్భుతంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్ మాట్లాడుతూ ఈ విధంగా మా ఆహ్వానాన్ని మన్నించి,మా విద్యార్థుల ప్రదర్శించిన ప్రదర్శనలను చూసి మమల్ని ఆనందింప చేసి సూచనలు, సలహాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేంధర్, డైరెక్టర్ పోతన్నయాదవ్ చైర్మన్ భీంరావ్ దేశాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధులు నిర్వహిస్తున్న సమీప ఏరియాలోని ప్రథమ చికిత్స శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయండిసిఐటియు నాయకులు

**మందమర్రి టౌన్, మార్చి 2, సూర్య మేజర్ న్యూస్.:** ప్రథమ చికిత్స శిక్షణ కేంద్రాన్ని గతంలో మాదిరిగా మందమర్రి ఏరియాలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్‌లు డిమాండ్ చేస్తూ శనివారం ఏరియా జిఎం ఏ మనోహర్ కు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో మహిళల కోసం ఏరియాలోని సిమ్టార్స్‌లో ప్రథమ చికిత్స శిక్షణ తరగతులు నిర్వహించి,ధృవీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని, ప్రస్తుతం అదే విధంగా పురుష అభ్యర్థులకు,కొత్తగా నియామకం అవుతున్న మహిళలకు విధులు నిర్వహిస్తున్న ఏరియాలో ప్రథమ చికిత్స శిక్షణ కేంద్రాన్ని సమీప ఏరియాలో ఏర్పాటు చేస్తే, సింగరేణి ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ప్రథమ చికిత్స శిక్షణ తీసుకోవాలనే ఉద్యోగులు విధుల అనంతరం సుమారు 40కిలోమీటర్ల దూరంలోని గోదావరిఖనిలోని 8 ఇంక్లైన్ నిమ్‌లో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స శిక్షణ కేంద్రానికి వెళ్లి రావడం ఇబ్బందికరంగా ఉంటుందని,విధులకు రావడం చాలా కష్టమని జీఎంకు వివరించారు. మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లిలోని కార్మికుల కొరకు ప్రథమ చికిత్స శిక్షణ కేంద్రాన్ని ఏరియాలో ఏర్పాటు చేస్తే మరి కొంత మంది శిక్షణ పొందేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేకే 5గని పిట్ కార్యదర్శి సంకె వెంకటేష్, నాయకులు సందీప్, సంజీవ్, చైతన్య రెడ్డి, రాంబాబు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.